
# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 21 మే, 2024 | పేజీలు : 05


## ముదుఘంటికలు పుస్తకావిష్కరణ




మిగతా 5 లో.

# జంట హత్య కేసులో నిందితుల అరెస్ట్



గో ప్రజాపక్షం/బుగ్గారం : జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపాలపూర్‌లో జరిగిన హత్య కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం తేదీ 16/05/2024 గురువారం అర్ధరాత్రి అందాద 11.30 గంటలకు గోపులాపూర్ గ్రామానికి చెందిన బుర్ర నవీన్ మరియు జగిత్యాలకు చెందిన అతని స్నేహితులు జికూరి పవన్, మొగిలిపాల రాజేందర్, బొమ్మల వెంకటేష్, నాచుపల్లి గంగరాజం అలియాస్ మనోజ్, చింతల శేషు, చొప్పరి అజయ్ అనే ఆరుగురు అదే గ్రామానికి చెందిన దీటి శ్రీనివాస్, అతని బాబాయ్ కొడుకు దీటి మహేష్ లను ఇంటి కొనుగోలు విషయంలో పాత గొడవలు మనసులో పెట్టుకొని ఇనుప పైపులు, కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేయగా శ్రీనివాస్ అక్కడే చనిపోయాడు, తీవ్రంగా గాయపడిన మహేష్ ను అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. దీనిపై బుగ్గారం పోలీస్ స్టేషన్లో శ్రీనివాస్ అక్క అటికేటి మమత ఫిర్యాదు మేరకు బుగ్గారం ఎస్ఐ శ్రీధర్ రెడ్డి కేసు నమోదు చేయడం జరిగింది. కేసు దర్యాప్తు లో భాగంగా వివరాలు ఇలా ఉన్నాయి. గోపులాపూర్ గ్రామంలో దీటి తార మరియు ఆమె కుమారుడు శ్రీనివాస్ లు 2018 సంవత్సరంలో తార తన బంధువు నాగుల అంజయ్య మరియు అతని కుమారుడు రాజేష్ వద్ద ఇప్పుడు వాళ్లు ఉంటున్న ఇంటిని కొన్నారు. కానీ ఇదే ఇంటిని 2017 సంవత్సరంలో అంజయ్య తమకు అమ్మాడని తార ఇంటి పక్కనే ఉన్నటువంటి బుర్ర లక్ష్మి , ఆమె కొడుకులు నాగరాజు మరియు నవీన్ లు కోర్టును ఆశ్రయించడం జరిగింది. 2023 లో కోర్టు ఆ సివిల్ కేసును కొట్టివేసింది. అప్పటినుండి ఆ రెండు కుటుంబాల మధ్య విభేదాలు ఉన్నాయి. తేది 12.05.2024 రోజు జగిత్యాల లో ఉంటున్న బుర్ర లక్ష్మి , నాగరాజు, వెంకటమ్మ, పూజ మరియు నవీన్ లు ఎల్లమ్మ పట్నాల గురించి గోపులాపూర్ గ్రామంలోని తమ ఇంటికి వచ్చి ఉంటున్నారు. తేదీ 16.05.2024 రోజు రాత్రి వారి ఇంటి పక్కన ఉన్న దీటి తార, కొడుకు శ్రీనివాస్ మరియు దీటి మహేష్ లు దారిలో మంచం వేసుకొని తమకు అడ్డంగా పెట్టారని గొడవ జరిగింది. అట్టి గొడవ అనంతరం బుర్ర నవీన్ తమ ఇంటి పక్కన ఉన్న దీటి శ్రీనివాస్ మరియు అతనికి సహకరిస్తున్న దీటి మహేష్ లను ఎలాగైనా చంపాలని నిర్ణయించుకొని అదే రోజు రాత్రి తమ స్నేహితులైన జికూరి పవన్, మొగిలిపాల రాజేందర్, బొమ్మల వెంకటేష్, నాచుపల్లి గంగరాజం మనోజ్, చింతల శేషు మరియు చొప్పరి అజయ్‌లను జగిత్యాల నుండి పిలిపించుకొని వారికి తమ గొడవ విషయం చెప్పి ఎలాగైనా శ్రీనివాసును, మహేష్‌ను చంపాలని ఉద్దేశంతో వారు ఇంటి వద్ద ఉన్నది చూసి పై వారందరూ ఆ ఇంటికి వెళ్లి ఇనుప రాడ్లు కర్రలతో దాడి చేసి విచక్షణారహితంగా కొట్టి చుట్టుపక్కల వారు రాగా అక్కడి నుండి తమ వాహనాల్లో పారిపోయారు. దీటి శ్రీనివాస్ అక్కడికక్కడే మృతిచెందగా, మహేష్ వరంగల్ ఎంజీఎం లో చికిత్స పొందుతూ చనిపోయాడు. ఈరోజు బుగ్గారం ఎక్స్ రోడ్ లో వాహనాల తనిఖీ చేస్తుండగా పై నిందితులు తమ వాహనాలలో వెళుతుండగా పట్టుకొని వారి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన ఇనుప పైపులు, కర్రలు, ఒక కారు, మోటార్ సైకిళ్లు (2) మరియు సెల్ ఫోన్స్ (7) స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి గొడవకు కారణమైన బుర్ర లక్ష్మి , నాగరాజు, వెంకటమ్మ, పూజ లపై కూడా చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ మండలం నారాయణరావుపల్లి లో సోమవారం ప్రమాదవశాత్తు ఊర కొండయ్య ఇంట్లో అగ్నిప్రమాదం జరగడంతో పెద్ద ఎత్తున ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ ప్రమాదంలో 2 లక్షల రూపాయల నగదు, తులం బంగారం, వెండి 10 తులాలు , బట్టలు ఖరీదైనవి మంచాలు పూర్తిగా కాలి బూడిద అయ్యాయి, కరీంనగర్ నుండి ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆర్పి వేసింది. సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదం ఎలా జరిగిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా అగ్నిప్రమాదంలో నష్టపోయిన కొండయ్యకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని మాజీ సర్పంచ్, వెంకటలక్ష్మి అంజయ్య కోరారు.

# కార్మిక వాడల్లో తాగు నీటి కష్టాలు





ప్రజాపక్షం/మందమర్రి : మందమర్రి పట్టణంలోని మొదటి జోన్ భగత్ సింగ్ నగర్‌లో గల కార్మిక వాడల్లో నల్ల నీరు రాక కార్మికులు, కార్మికేతర కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతిరోజు నల్ల నీరు సరిగా రాకపోవడంతో నిత్య అవసరాల కోసం, కాలకృత్యాలు తీర్చుకోవడం కోసం నీటిని బోరింగ్‌ల దగ్గర నుండి మోసుకొస్తూ వారి అవసరాలను తీర్చుకోవాల్సి వస్తుంది. సంస్థ లాభాల కోసం తమ ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా ప్రకృతికి వ్యతిరేకంగా భూగర్భంలోకి దిగి బొగ్గుని బయటకి తీస్తూ దేశానికి వెలుగునిస్తున్న వారికి కనీసం తాగడానికి నీరు కూడా అందించే లేని దుస్థితి నెలకొంది. కార్మిక వాడల్లో సరిగా పంపులు కూడా రాకపోవడం చాలా బాధాకరమని కార్మిక కుటుంబాలు వాపోతున్నారు. నల్లా నీరు సరిగ్గా రావడం లేదని ఇప్పటికే పలుమార్లు సివిల్ డిపార్ట్మెంట్‌లో ఫిర్యాదు చేసిన సంబంధిత అధికారులు సమస్య పరిష్కారం కాలేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల ముందు కార్మిక వాడల్లో తిరిగిన నాయకులు కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి ఓట్లు దండుకుంటున్నారు తప్ప కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించకపోతే ధర్నాలు చేయడానికి కూడా సిద్ధమని కార్మిక కుటుంబాలు హెచ్చరిస్తున్నాయి.

## యువత స్వయం ఉపాధి కోసం కృషి చేయాలి

* ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ప్రజాపక్షం/ధర్మపురి : యువతీయువకులు స్వయం ఉపాధి పొందేందుకు కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ కేంద్రంలో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ జనరల్ స్టోర్‌ను ఆయన ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్. దినేష్, వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, జక్కు రవీందర్, సింహరాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### బోనాల కార్యక్రమానికి ఆహ్వానం.

మండలంలోని ఆరెపల్లి గ్రామంలో నిర్వహించనున్న గంగమ్మ బోనాల పండుగ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కోరుతూ సోమవారం ఆరెపల్లి గ్రామస్థులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## గురుకుల ప్రిన్సిపల్‌కు సన్మానం

ప్రజాపక్షం/బోథ్ : బోథ్ మండలం కౌఠ(బి) గ్రామానికి చెందిన గాంగేల్ వార్ సంగీత కొమురం భీం జిల్లాలోని గురుకుల పాఠశాల కాగజ్‌నగర్ ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తోంది. అయితే మొన్న విడుదల అయిన 10వ తరగతి, ఇంటర్ ఫలితాలలో 100 శాతం ఫలితాలు సాధించినందుకు గురుకుల సొసైటి ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో ఘనంగా సన్మానించారు. గ్రామస్థులు అభినందించారు.

## విత్తన కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు



ప్రజాపక్షం/బోథ్ : వ్యవసాయదారులకు వ్యాపార విత్తన కొరత లేకుండా చూడాలని..కావాలని ఎవరైనా విత్తన కొరత సృష్టిస్తే కేసులు తప్పవని మండల వ్యవసాయ అధికారి వెండి విశ్వామిత్ర పేర్కొన్నారు. సోమవారం కోరమండల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విత్తన దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కంపెనీల ద్వారా డీలర్లకు సరఫరా అయిన విత్నాల స్టాక్ ను పరిశీలించారు. విత్తన విక్రయాలలో అవకతవకలు జరగకుండా పూర్తి స్థాయిలో తనిఖీలు చేస్తున్నామని అన్నారు. మార్కెట్లో రైతులకు ఇబ్బంది కలగకుండా తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు.

## సోమేశ్వరునికి భక్తుల పూజలు అభిషేకార్చనలు

ప్రజాపక్షం/మల్లాపూర్ : అతిపురాతన ఆలయంగా శ్రీ కనక సోమేశ్వర ఏకశిల కొండపై ప్రసిద్ధిగాంచిన సోమేశ్వరాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు జరిపించారు. 1600 అడుగుల ఎత్తైన ఏకశిల కొండపై ఉన్న ఆలయానికి ఉదయం నుండే భక్తులు కాలినడకన కొండపైకి చేరుకుని పవిత్ర కోనేటిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుని మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం ఆలయాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కొండకింద గ్రామానికి చెందిన దాతలు ప్రశాంత్ నిత్య దంపతులు మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు

ప్రజాపక్షం/శంకరపట్నం : మండల పరిధిలోని ఆముదాలపల్లి గ్రామంలో సోమవారం గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. మహిళలు నూతన వస్త్రాలు ధరించి బోనాలతో పెద్ద ఎత్తున ఊరేగింపుగా డప్పు చప్పుళ్లతో అమ్మవారి ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో తీపి వంటకాలు తయారు చేసి అమ్మవారి ఆలయం ఎదుట బోనాలు పెట్టి దైవభక్తిని చాటుకున్నారు. అమ్మ ఆశీస్సులతో తాటి, ఈత వనం పచ్చని చెట్లతో కళకళలాడాలని, గీత కార్మికుల కుటుంబాలు సంతోషంగా ఉండాలని మహిళలు వేడుకున్నారు. ఈ బోనాల వేడుకలకు అత్యంత వైభవంగా నిర్వహించుటకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సంఘం బాధ్యులు సత్యనారాయణ చెప్పారు. ప్రతి ఏటా కుల పెద్దల నిర్ణయాలతో ఈ వేడుకలు నిర్వహించుటకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.

# రైతులపై బిజెపి మొసలి కన్నీరు



ప్రజాపక్షం/కరీంనగర్ : ఎటువంటి కోతలు విధించకుండా ధాన్యం కొనుగోలు చేస్తుంటే ఉనికి చాటుకోవడానికి బిజెపి నాయకులు డ్రామాలు చేస్తున్నారని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ధ్వజమెత్తారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టంగా వర్షాకాలం పంట నుంచి బోనస్ ఇస్తామని చెప్పినప్పటికీ బిజెపి రాద్ధాంతం చేస్తుందని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని అన్నారు. నల్లచట్టాలు తీసుకువచ్చి రైతుల నడ్డి విరిచే ప్రయత్నం చేస్తే వాటిని రద్దు చేయాలని రైతులు ఉద్యమం చేస్తే రైతులను కార్లు, గుర్రాలతో తొక్కించిన బిజెపి నాయకులకు రైతుల గురించి మాట్లాడే కనీస అర్హత లేదని నరేందర్ రెడ్డి అన్నారు. కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్లు కల్లాలకు పోయి రైతులకు ఏదో అన్యాయం జరిగిపోతున్నట్లు మాట్లాడుతున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో క్వింటాలుకు అయిదు నుంచి పది కిలోలు కోతలు విధించిన రోజు వీళ్లు ఎక్కడున్నారని నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. తప్పుడు ప్రచారాలు చేస్తే కాంగ్రెస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని, రైతులపై రబ్బర్ బుల్లెట్లతో దాడి చేసి గాయపరిచిన చరిత్ర బిజెపి ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ సమావేశంలో శ్రావణ్ నాయక్, ఎండి చాంద్, గుండాటి శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, దండి రవీందర్, షబానా మహమ్మద్, జీడి రమేష్, మెతుకు కాంతయ్య, సతీష్‌రావు, కూన దామోదర్, పోరండ్ల రమేష్, మేకల నర్సయ్య, మహమ్మద్ భారీ, జ్యోతి రెడ్డి, ఉప్పరి అజయ్, మాసూమ్ ఖాన్, మామిడి సత్యనారాయణ రెడ్డి, నాగుల సతీష్, తిరుమల, హసీనా, ఆంజనేయులు, సర్వర్, హనీఫ్, సత్యనారాయణ రెడ్డి తదితరులున్నారు.

## రైతుల సమస్యలు మంత్రికి కనబడడం లేదా?



ప్రజాపక్షం/కొత్తపల్లి : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సమస్యలు పట్టనట్లు వ్యవహరిస్తోందని, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు భరోసా కల్పించాలనే సోయి లేదని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు అన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కొరకు అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బిజెపి కొత్తపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. రైతు సమస్యలను పరిష్కరించాలనే చిత్తశుద్ధి మంత్రికి లేకపోవడం దారుణమని, వ్యవసాయ మంత్రిగా తుమ్మల ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బోనస్, రుణమాఫీ, రైతుభరోసా, ధరణిలపై ప్రభుత్వం మాటమార్చిందన్నారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పంటలపై ఎలాంటి కోతలు, కటింగ్‌లు విధించకుండా మద్దతు ధరతో పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను, గ్యారంటీలను కాంగ్రెస్ గాలికి వదిలేసిందని, ఓట్లు దండుకోవడానికి కాంగ్రెస్ చేసిన ఎత్తుగడ అని స్పష్టంగా అర్థమవుతోందన్నారు. రైతులకు బోనస్, రుణమాఫీ, రైతుభరోసా హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. కొత్తపల్లి మండల బిజెపి అధ్యక్షుడు కడార్ల రతన్ కుమార్, పట్టణ అధ్యక్షుడు కంచె శేఖర్, కొత్తపల్లి పట్టణ వార్డు కౌన్సిలర్ వాసాల రమేష్, జిల్లా దళిత మోర్చా కార్యదర్శి ఎర్రోళ్ల ప్రదీప్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు అనిల్, ఉమ్మెంతల లక్ష్మారెడ్డి, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల హరిప్రసాద్, జిల్లా నాయకులు జిట్టవేణి రేణు, యువమోర్చా అధ్యక్షుడు ప్రశాంత్, ఆనంద్ చిగుర్ల శ్రీనివాస్, చిట్కూరి శ్రీను, మల్లేశం తదితరులున్నారు.

## తాడికల్ గ్రామంలో టిప్పర్ ఢీకొని ఒకరు మృతి



ప్రజాపక్షం/శంకరపట్నం : మండల పరిధిలోని తాడికల్ గ్రామంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు మానకొండూరు మండల కేంద్రానికి చెందిన పర్వతం ఎల్లయ్య (55) అనే వ్యక్తి టివిఎస్ ఎక్సెల్ టూవీలర్‌పై శంకరపట్నం మండలం తాడికల్ గ్రామానికి కుమార్తె ఇంటికి వచ్చినట్లు వారు తెలిపారు. అవసరాల నిమిత్తం కేశవపట్నం వైపు వాహనంపై వెళ్తుండగా వెనుక భాగంలో మట్టిని తరలించే టిప్పర్ వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు చెప్పారు. ప్రధాన రహదారి రోడ్డు నిర్మాణం చేపడుతున్న కంపెనీ సంబంధించిన ఈ టిప్పర్ ఢీ కొట్టి వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడం పట్ల పెద్ద ఎత్తున మృతుని కుటుంబ సభ్యులు కంపెనీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కంపెనీ నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అనుభవం లేని డ్రైవర్లు వాహనాలను నడపడంతోనే ఈ ప్రమాదాలు జరుగుతున్నట్లు మృతుని కుటుంబ సభ్యులు ఆరోపించారు. వారం రోజుల క్రితం ఈ రోడ్డు నిర్మాణం చేపట్టే కంపెనీకి సంబంధించిన డీజిల్ ట్యాంకర్ ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా ఏడుగురికి తీవ్రంగా గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఈ ఏడుగురు ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఉండడంతో మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వారు చెప్పారు. ఈ సంఘటన మరువక ముందే తిరిగి తాడికల్ గ్రామ సమీపంలోనే ఈ రెండు సంఘటనలు చోటు చేసుకోవడం పట్ల గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టే ఈ కంపెనీ నిర్వాహకులు రాజకీయ పలుకుబడితో నిర్లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు వారు చెప్పారు. ఈ విషయంలో జిల్లా పోలీసు ఉన్నత స్థాయి అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## రైతులపై బిఆర్ఎస్ నాయకులది కపట ప్రేమ



ప్రజాపక్షం/మల్లాపూర్ : గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైస్ మిల్లర్లతో కుమ్మక్కై తాలు తప్ప పేరుతో అన్నదాతలను అందిన కాడికి దోచుకుని అధికారం చేజారక రైతులపై ఎక్కడలేని కపట ప్రేమను చూపుతున్నారని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యాక్షుడు పాతకాల కిరణ్ అన్నారు. ఈ మేరకు సోమవారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ 10సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రైతులు అనేక విధాలుగా నష్టపోయారని గిట్టుబాటు ధర లేక పంటలను నిప్పంటించిన సందర్భాలు అనేకమని బిఆర్ఎస్ నాయకులు అవన్నీ మరిచి కొత్తగా రైతులపై కపట ప్రేమను చూపడం సిగ్గుచేటని అన్నారు. సమస్యలపై రైతులు రోడ్డెక్కితే జైల్లో పెట్టిన చరిత్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనని ఇప్పుడు రోడ్డెక్కి బిఆర్ఎస్ నాయకులు దర్నాలు చేస్తుంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఘాటుగా విమర్శించారు. వీరి వెంట యూత్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## రైతుల సమస్యలపై తహసీల్దార్‌కు బిజెపి వినతి

ప్రజాపక్షం/గంగాధర : గంగాధర మండలంలోని రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యపు వైఖరి వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ హనుమాండ్ల వినయ్‌కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ యాసంగి సీజన్ వడ్ల కొనుగోలు ప్రారంభమై రెండు నెలలు పూర్తవుతున్నా వడ్ల కొనుగోలు పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు. అకాల వర్షాల వల్ల వడ్లు కొనుగోలు ఆలస్యం కావడంతో రైతులు ధాన్యాన్ని అమ్ముకోలేక వడ్ల కొనుగోలు కేంద్రాలలోనే మొలకెత్తే పరిస్థితి వచ్చిందన్నారు. వరి, ఇతర పంటలకు సైతం క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించాలన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని, ఇందిరమ్మ రైతు భరోసా కింద కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేలు, భూమి లేని వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పంటలను అనుసంధానం చేయాలన్నారు. కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ, మండల ప్రధాన కార్యదర్శులు పంజాల ప్రశాంత్, రేండ్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు వొడ్నాల రాజు, సామల మహిపాల్, మండల అధికార ప్రతినిధి సర్వ శ్రీనివాస్, మండల దళిత మోర్చా అధ్యక్షుడు తాళ్ల రాజశేఖర్, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు కట్ల శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు జాతరకొండ మహేష్, పెరుక శంకర్, మండల గౌడ సెల్ అధ్యక్షులు పరుశరాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసంఘటిత రంగ కార్మికులకు చట్టాలపై అవగాహన సదస్సు

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని బేడ బుడగ జంగాల కాలనీలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పాత ఇనుప సామాను రంగంలో పనిచేసే కార్మికులకు, వివిధ ప్రదేశాల్లో కూలీ పనులు చేస్తున్న వారికి కార్మిక చట్టాలు వర్తిస్తాయని తెలిపారు. అసంఘటిత రంగాలలో పనిచేసే కార్మికులు, కూలీలు తప్పనిసరిగా స్థానిక కార్మిక అధికారి కార్యాలయంలో లేబర్‌కార్డుకు ధరఖాస్తు చేసుకోవాలని , కార్మిక కార్డు ఉండడం వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వం నుంచి లభించే పథకాలకు అర్హులవుతారని తెలిపారు. కార్మిక కార్డు ఉండడం వల్ల పిల్లల వివాహ సమయంలో లేదా ప్రసవించినప్పుడు, దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగి అంగవైకల్యం సంభవించినా, మరణించిన వివిధ ఆర్థిక సమస్యల పరిస్థితులలో ప్రభుత్వం కల్పించే స్కీముల ద్వారా ఆర్థిక లబ్ధి పొందవచ్చునని తెలిపారు. కార్మిక కార్డు గడువు ముగియకుండా ఉన్నప్పుడే పునరుద్ధరించుకోవాలని, ఒకవేళ గడువు ముగిస్తే ఏ విధంగా పునరుద్ధరించుకోవాలో తెలిపారు. ఏదైనా చట్టపరమైన సమస్య వచ్చినప్పుడు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ద్వారా సమస్యను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేష్‌తో పాటు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, కార్మికులు పాల్గొన్నారు.

## పేలుళ్లపై శ్వేతపత్రం విడుదల చేయాలని సిఎస్‌కు వినతి

ప్రజాపక్షం/కరీంనగర్ : కరీంనగర్ పట్టణంలోని వావిలాలపల్లిలో ఇంటి సమీపంలో పేలుడు పదార్థాలను వినియోగించి జరిపిన పేలుళ్లపై శ్వేత పత్రం విడుదల చేస్తూ మెజిస్ట్రియల్ విచారణ చేసి నివేదిక ఇవ్వాలని కోరుతూ మాదపల్లి రమాదేవి కుటుంబ సభ్యులు సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. సెప్టెంబర్ 2022లో జరిగిన ఈ పేలుళ్ల విషయంలో కారకులైన మాజీ కార్పోరేటర్ ఒంటెల సుమ సత్యనారాయరెడ్డిలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా అధికారులు, పోలీసు యంత్రాంగానికి అనేక సార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. అధికారులు విచారణ చేసినప్పటికీ నివేదికలు బహిర్గతం చేయకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. పేలుళ్ల సందర్భంగా ఆనాటి సిసి పుటేజీలతో పాటు తదనంతరం జరిగిన పరిణామాలలో మా కుటుంబ సభ్యులపై వేదింపులు వంటి అంశాలన్నింటిపై అన్ని కోణాల్లో విచారించాలని కోరారు. మెజిస్ట్రీరియల్ విచారణ చేస్తూ శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. జరిగిన సంఘటనలపై రమాదేవితో పాటు అనిల్ కుమార్, శ్రీనివాస్, వాసులు వేర్వేరుగా ఫిర్యాదులు అందజేశారు. రాజీ చేసుకోవాలని అనేక సార్లు ఒత్తిడి చేసినప్పటికీ న్యాయం జరగాలని పోరాడుతున్నామని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..

ప్రజాపక్షం/కుంటాల : కుంటాల, గొల్లమాడ 33 కే వి విద్యుత్ సబ్ స్టేషన్ లలో మరమ్మత్తుల పనులు చేపడుతున్న కారణంగా మండలంలోని అన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్ కో ఏఈ శివప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మంగళవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.గృహ,వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## అనంతుల సరితకు నాట్య కౌస్తుభ అవార్డు



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : భారత్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాదు లోని రవీంద్ర భారతిలో అన్నమాచార్య 616 జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన అన్నమయ్య నృత్య హేళనలో నిర్మల్ పట్టణానికి చెందిన అనంతుల సరిత అత్యుత్తమ నాట్య ప్రదర్శన చేసి నాట్య కౌస్తుభ అవార్డును అందుకున్నారు. ప్రతిభ కనబరిచిన ఈమెకు అవార్డుతో పాటు ప్రశంస పత్రాన్ని అందించారు.

## జిల్లా ట్రస్మా నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాపక్షం/కాగజ్ నగర్ : కాగజ్ నగర్ పట్టణంలోని జడ్పి హైస్కూల్లో జిల్లా ట్రస్మా నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. నూతన కార్యవర్గం ఎన్నికల్లో ట్రస్మా జిల్లా అధ్యక్షునిగా దేవ భూషణం, గౌరవ అధ్యక్షులుగా పెద్దపల్లి కిషన్ రావు, ప్రధాన కార్యదర్శిగా తిరుపతి చారి, ట్రెజరర్‌గా రాజేంద్రప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సంజీవ్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా జితేష్ సితాని, స్పోర్ట్స్ పర్సన్ గా నరేందర్, లీగల్ అడ్వైజర్‌గా రాపర్తి రవీందర్, చీఫ్ అడ్వైజర్ గా గోపాల్, మహేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా తిరుపతి, రాజయ్య, రమేష్‌లు ఎంపికైనట్లు వారు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ట్రస్మా జిల్లా అధ్యక్షుడు దేవభూషణంను సభ్యులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత కెకె దీక్షిత్ జయంతి

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : రాష్ట్రీయ వికలాంగుల పార్టీ వ్యవస్థాపకుడి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగులందరికీ అన్న దానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఇషాక్ అలీ మాట్లాడుతూ వికలాంగులు ప్రతి రంగంలో ముందుండాలన్నారు. వికలాంగులను రాజకీయాల్లోకి రంగప్రవేశం చేస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయి, తెలంగాణ రాష్ట్రంలో పార్టీ పూర్తిగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శివ కుమార్, నిషిత, శ్రీనివాస్, శ్రీను, లక్ష్మణ్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాసత్య నిరంతర కార్యక్రమం



ప్రజాపక్షం/బెల్లంపల్లి : నిరక్షరాస్యత నిర్మూలన కొరకు ప్రభుత్వం చేపట్టిన అక్షరాస్యత కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలని, అక్షరాస్యతా శాతాన్ని పెంపొందించేలా కృషి చేయాలని ఎస్ఐఇటి రాష్ట్ర ఇంచార్జ్ డాక్టర్ రవికాంతారావు అన్నారు. జిల్లా వయోజన విద్యాశాఖ, సఖి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా కన్నెపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతిలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐఇటి రాష్ట్ర ఇంచార్జ్ అధికారి మాట్లాడుతూ అక్షరాస్యత కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలని తెలిపారు. జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ కేంద్రాలలో అక్షరాస్యత నేర్పడం లాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, మహిళలు కుట్టు శిక్షణ పొందుతూ వయోజనులకు చదువు నేర్పడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. మహిళలు చదువు నేర్చుకుంటే కుటుంబంతో పాటు సమాజం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని, తాము నేర్చుకున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని తెలిపారు. జిల్లాలో పాఠశాలల్లో చదువుకుంటున్న 8, 9, 10 తరగతుల విద్యార్థులు కూడా నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమంలో పాల్గొని జిల్లాకు 100 శాతం అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి సత్యనారాయణమూర్తి, మండల బ్యాంక్ అధికారి గురుస్వామి, సఖి లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు బంధ శాంకరి, డిఆర్ పిలు సువర్ణ, ప్రకాశం, సుందిళ్ల రమేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు వసూళ్లు

### డిఎస్‌పి నాగేంద్రాచారి



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడారు. ఇల్లంతకుంట మండలం నర్సక్కపేట గ్రామానికి చెందిన ర్యాగటి మల్లయ్య అనే వ్యక్తి 2018 సంవత్సరంలో నర్సక్కపేట గ్రామానికి చెందిన కొత్త లింగ రెడ్డి తండ్రి శంకరయ్య, బొల్లా రాము తండ్రి దేవరెడ్డి, తిప్పారవేని చంద్రశేఖర్ తండ్రి రాజయ్య, దారం శ్రీనివాస్ రెడ్డి తండ్రి ప్రతాపరెడ్డి అనే వ్యక్తులను హుస్నాబాద్ చెందిన ప్రస్తుతం సిరిసిల్ల పట్టణం కారునాథం శివకృష్ణ అనే వ్యక్తి పరిచయ చేయగా, కారునాథం శివకృష్ణ అనే వ్యక్తి డబ్బులు తీసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తాడు అని వారికి నమ్మబలికి వారి వద్ద నుండి 2023 సంవత్సరంలో పంచాయతీ సెక్రటరీ, వీఆర్వో, సింగరేణి ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి మోసం చేసి వారి వద్ద నుండి 6,50,000/ రూపాయలు తీసుకొని తప్పించుకొని తిరుగుతుండగా శివకృష్ణను సోమవారం రోజున ఉదయం 11:00 గంటలకు ఇల్లంతకుంట బస్టాండ్ వద్ద అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని డి ఎస్ పి తెలిపారు.ఉద్యోగాలు ఇప్పిస్తామని యువతను తప్పుదోవ పట్టించి, వారి వద్ద నుండి భారీ మొత్తంలో నగదును వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్నారి పై కఠిన చర్యలు తీసుకుంటాం. కష్టపడి చదువుకొని ప్రభుత్వ నోటిఫికేషన్ల నియమావళి ప్రకారం అర్హతలు సాధించి ఉద్యోగాలు సాధించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని, అలాంటి వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.

## ఎంఎల్ఏను అడ్డుకున్న పోలీసులు



ప్రజాపక్షం/జైనూర్ : జైనూర్ మండల కేంద్రంలో ఇటీవల జరిగిన ఘర్షణల్లో గాయపడ్డ బాధితులను పరామర్శించడానికి సోమవారం వెళ్లిన సిర్పూర్ ఎంఎల్ఏ డా. పాల్వాయి హరీష్ బాబును జైనూరు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. మండలంలో ఘర్షణ వాతావరణం నెలకొన్న సందర్భంగా బాధితులను పరామర్శించడానికి అనుమతులు లేవని, తిరిగి వెళ్ళాలని కోరారు. ఈ సందర్భంగా సిర్పూర్ శాసన సభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బాధితులను పరామర్శించాల్సిన కనీస బాధ్యత తమపై ఉన్నదని, వారిని పరామర్శించకుండా అడ్డుకోవడం దారుణమని తెలిపారు. ఆదివాసీ గ్రామాల్లో ఘర్షణ వాతావరణానికి తెరలేపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పోలీసులు పారదర్శకంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అమాయక ప్రజల మధ్య విభేదాలు వచ్చే విషయాలపై సున్నితమైన నిర్ణయాలు తీసుకోవాలని, ఘటన బాధితులను కలిసి వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించిన ప్రజా ప్రతినిధులను అడ్డుకోవడం నిజాలను కప్పిపుచ్చే చర్యగా భావించడం జరుగుతుందన్నారు.

## పార్టీ కార్యకర్తలను కడుపుల పెట్టుకొని కాపాడుకుంటాం

### బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజా రమేష్



ప్రజాపక్షం/మంచిర్యాల : బిఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటామని, వారికి కష్టం వస్తే కడుపులో పెట్టి కాపాడుకుంటామని బిఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజా రమేష్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ బాల్క సుమన్ ఆదేశానుసారం కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడిన బిఆర్ఎస్ కార్యకర్తలను, వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలోని చెన్నూర్ మండలంలో గల సుద్దాల గ్రామంలో ఇటీవల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఆత్కూరి రాజబాపు ఇంట్లోకి కాంగ్రెస్ నాయకులు అక్రమంగా చొరబడి రాజబాపు, తన భార్య, అమ్మ, నాన్న, తమ్ముడి పై దాడి చేయడం దారుణం అని ఖండించారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు హింసాత్మక చర్యలను ప్రోత్సహిస్తున్నారని, కాంగ్రెస్ నాయకులు దాడిలో రాజబాబు కుటుంబం తీవ్రంగా గాయపడిందని తెలిపారు. గాయపడిన వారికి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించడం జరుగుతుందని, వారు త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వారికి భరోసా కల్పిస్తూ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ మండల ఎంపిపి మంత్రిబాబు, జడ్పిటిసి మోతె తిరుపతి, సుద్దాల సర్పంచ్ రవి గౌడ్, ప్రభాకర్, హరీష్ పొన్నం, శివ, సాయి పాల్గొన్నారు.

## రైతాంగాన్ని ఆదుకోవడానికి చర్యలు తీసుకోండి



ప్రజాపక్షం/జమ్మికుంట : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని జమ్మికుంట బిజెపి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో తహసీల్దార్‌కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ , జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌లు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు తోడు, ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణితో రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. వడ్ల కొనుగోలు ప్రక్రియ ఆలస్యంతో రైతులు రోజుల తరబడి పడిగాపులు కాసి ఇబ్బందులు పడుతున్నారని, సరిపడా టార్పాలిన్ కవర్లు సైతం అందుబాటు ఉంచడంలో ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను మద్దతు ధరతో పూర్తి చేసి బోనస్ రూ.500 ప్రకటించాలని, రైతుభరోసా రూ.15వేలు, 2 లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పల్లపు రవి, కైలాసకోటి గణేష్, ఇటుక స్వపూర, తూడి రవిచంద్ర రెడ్డి, కొమ్ము అశోక్, కొండ్లె నాగేష్, మోడం రాజు, గిరివేణు విజేందర్, బూరుగుపల్లి రామ్, గర్రెపల్లి నిరుపరాణి, పత్తి జనార్ధన్ రెడ్డి, ముకుంద సుధాకర్, వీణవంక శివ, దార కృష్ణ, బిద్రి, కుంబాల వెంకటరాజు, అప్పల రవీందర్, ఎర్ర వెంకటేష్, ఆకుల కిషన్, యాంసాని సమ్మయ్య, వేముల జగన్, ఎ.సృజన్, తిరుపతి, స్వరూప, రామస్వామి పాల్గొన్నారు.

## చింత చిగురుతో ఆరోగ్య ప్రయోజనం

ప్రజాపక్షం/శంకరపట్నం : చింత చిగురు అంటే ఇప్పుడు అంతా కమర్షియల్ అయ్యింది. కానీ గతంలో పల్లెటూర్లలో ప్రజలు నడుచుకుంటూ వెళ్లి చింతచిగురు కోసుకుని వచ్చి పప్పులో, చికెన్, మటన్, రొయ్యలతో కలిపి చింత చిగురు జత చేసి వంటకాల్లో ఉపయోగించేవారు. మారుతున్న కాల క్రమేనా పల్లెటూర్లలో చింతచిగురు వినియోగాన్ని తగ్గించారు. మారిన జీవనశైలి, ఆరోగ్యంపై పెరిగిన శ్రద్ధ, యూట్యూబ్ చానళ్లు, సోషల్ మీడియా , టీవీల్లో ప్రసారమయ్యే వంటకాలలో చింతచిగురులో ఉండే పోషక విలువలు, ఔషధ గుణాలు విరివిగా ప్రచారం జరుగుతుండడంతో నగరవాసులు వీలైనంత కొనుగోలు చేస్తున్నారు. ఏడాదిలో మే నుంచి జులై మధ్యలో మాత్రమే దొరికే చింత చిగురుకు పట్టణాల్లో మంచి డిమాండ్ పెరిగింది.

### చింత చిగురు సేకరణ కష్టతరమే

గతంలో చింత చెట్లు పల్లె ప్రాంతాల్లో విరివిగా ఉండేవి, గ్రామాలు రోడ్ల విస్తరణలో భాగంగా పలు చోట్ల వీటిని తొలగించారు. వాటి స్థానంలో తిరిగి చింత మొ క్కలను ఎక్కడా నాటలేదు. దీంతో పల్లెలకు దూరంగా ఉంటున్న చింత చెట్ల నుంచి చిగురు సేకరణకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు.

### ఆరోగ్య ప్రదాయిని చింత చిగురు

చింత చిగురులో ఎక్కువ ప్రొటీన్లు , తక్కువ కొవ్వు పదార్థాలు, ఎక్కువ మోతాదులో ఔషధ గుణాలు ఉంటాయి. ప్రతి 100 గ్రాముల చిగురులో 5.8 గ్రాముల ప్రొటీన్లు, 10.6 గ్రాముల పీచు పదార్థం, 100 మిల్లీ గ్రాముల కాల్షియం, 140 మిల్లీ గ్రాముల పాస్ఫరస్, 26 మిల్లీ గ్రాముల మెగ్నీషియం, విటమిన్ సి 3 మిల్లీ గ్రాములు ఉంటుంది. యాంటీ బ్యాక్టీరియా వల్ల ఇన్ఫెక్షన్ తగ్గిస్తుంది. యాంటీ డయాబెటిక్ లక్షణాలు ఉండడం వల్ల మధుమేహులకు మేలు చేస్తుంది. కాలేయాన్ని రక్షిస్తుంది. వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. ఇన్ని సుగుణాలున్న చింత చిగురును ఈ సీజన్‌లో కూరల్లో వండి తీసుకోవడం చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు.

## ప్రమాదకరంగా జాతీయ రహదారి



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ పట్టణంలోని సాగర్ కన్వెన్షన్ వద్ద జాతీయ రహదారి ప్రమాదకరంగా మారింది.నిర్మల్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే మార్గం, హైదరాబాద్ నుండి నిర్మల్ వైపు వచ్చే రెండు మార్గాల్లో రోడ్లు గుంతలమయమై ప్రమాదకరంగా మారాయి.దీంతో అక్కడ వాహనదారులకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని వాహనదారులు కోరుతున్నారు.

## బ్రిడ్జిపై నుండి సిమెంట్ లారీ బోల్తా



ప్రజాపక్షం/బైంసా : మండలంలోని వానల్పాడ్ గ్రామ సమీపంలోని బ్రిడ్జిపై నుండి నిర్మల్ వైపు నుండి బైంసా వైపు సిమెంట్ లోడ్తో వెళ్తున్న లారీ అదుపుతప్పి సోమవారం వేకువజామున వాగులో పడిపోయింది.గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.ఘటనా స్థలానికి చేరు కున్న పోలీసుకు అందులో ఉన్న డ్రైవర్కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## విద్యుత్ షాక్‌తో బర్రె మృతి




ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లోని సీతంపేట గ్రామంలో మోతే జక్కయ్య కు చెందిన బర్రె విద్యుత్ షాక్ తో మృతి చెందింది. గ్రామ స్తులు తెలిపిన వివరాల ప్రకారం ప్రతి రోజు లాగే ఉదయం మేత కోసం వెళ్లిన బర్రె గ్రామ శివారు లోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న సపోర్ట్ వైర్ కు తగిలి మృతి చెందినట్టు తెలిపారు. మృతి చెందిన బర్రె విలువ సుమారు 50 వేల రూపాయలు ఉంటుందని బాధితుడు తెలిపారు. బాధితుడికి ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందించి ఆదుకో వాలని జక్కయ్యతో పాటు గ్రామస్తులు కోరారు.

## ప్రారంభమైన ఆటలు

ప్రజాపక్షం/చందుర్తి : పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్, కబడ్డీ పోటీలు మండలం లోని మల్యాల గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సోమవారం ప్రారంభమయ్యాయి. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా వేసవి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాలతో ఏర్పాటు చేసిన పోటీలలో మండలంలోని వివిధ గ్రామాల నుండి వాలీబాల్ పోటీల్లో పది టీములు, కబడ్డీ పోటీల్లో 8 టీంలు పాల్గొన్నాయి. వీరిలో గెలుపొందిన మొదటి, రెండవ టీములను జిల్లా స్థాయికి పంపనున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



ప్రజాపక్షం/చందుర్తి : మండలం మల్యాల గ్రామానికి చెందిన బంటు ఆనందం అనారోగ్యం తో చికిత్స పొందుతూ నాలుగు రోజుల క్రితం మృతి చెందగా మృతుడి కుటుంబానికి గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికులు 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే మరికొం తమంది మర్రి అంజయ్య, నేదూరి బాబు, గడ్డ మీద భూమయ్య, అడ్డగట్ల లక్ష్మణ్, రొండి కిషన్, బండపల్లి దేవయ్య, తూమ్ దేవేంద్రం, పులి పరు శరాం, పొటి శ్రీనివాస్ లు క్వింటాలు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాందాల అబ్రహం, మాదం బాబు, లోకోజి సతీష్, గౌరె నందు, బండపల్లి వినీత్, కొడగంటి గంగాధర్, మూడపల్లి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు రిక్రూట్‌మెంట్ ర్యాలీ

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : జూలై 3 నుంచి జూలై 12 వరకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు (సంగీతకారుడు) రిక్రూట్‌మెంట్ ర్యాలీ 3 ఎ.ఎస్.సి ఎయిర్ ఫోర్స్ సంస్థ కాన్పూర్, 7 ఎ.ఎస్.సి, 1 కబ్బన్ రోడ్, బెంగళూరు (కర్ణాటక) లలో పాల్గొనడానికి దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు సోమవారం ఒక ప్రకటనలో తెలి పారు. పెళ్లి కాని భారతీయ పురుషులు & ఆడవారి కోసం అగ్నివీర్వాయుడు (సంగీతకారుడు) కోసం రిజి స్ట్రేషన్ ఆధారిత రిక్రూట్‌మెంట్ ర్యాలీని నిర్వహిస్తోంద న్నారు. దీనికి సంబంధించి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ 3 ఎయిర్‌మెన్ సెలక్షన్ సెంటర్, కాన్పూర్, 7 ఎయిర్‌మెన్ సెలక్షన్ సెంటర్,బెంగుళూరులో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ద్వారా అగ్నివీర్ వాయు (మ్యూజిషియన్) ఇంటెక్ 01/2025 రిక్రూట్‌మెంట్ కోసం జాబ్ నోటిఫి కేషన్ జారీ చేయబడిందని అన్నారు.అగ్నిపథ్ పథకం ప్రవేశంతో, క్లరికల్/టెక్నికల్ కేడర్‌లో ఉద్యోగ అవ కాశం ఇవ్వడు 4 సంవత్సరాల సర్వీసుకు పరిమితం చేయబడుతుందని, అభ్యర్థులలో 25 శాతం మందికి శాశ్వత ప్రవేశం కల్పించబడు తుందని అన్నారు.అభ్యర్థి అవివాహితులై, 02 జనవరి 2004 నుంచి 02 జూలై 2007 (రెండు తేదీలు కలుపుకొని) మధ్య జన్మించి ఉండాలని, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల/బోర్డు నుండి కనీస పాస్ మార్కులతో మెట్రిక్యులేషన్/ 10వ తరగతి ఉత్తీర్ణత లేదా సమాన విద్య కలిగి ఉండాలని, అభ్యర్థులు టెంపో, పిచ్, ఒక పూర్తి పాట పాడడంలో ఖచ్చితత్వంతో సంగీతంలో ప్రావీణ్యం కలిగి ఉండాలని, వారు ఒక ప్రిపరేటరీ ట్యూన్, ఏదైనా సంజ్ఞామానాలను అంటే స్టాఫ్ నొటేషన్/టాబ్లేచర్/టానిక్ సోల్ఫా/ హిందుస్తానీ, కర్నాటిక్ మ్యూజిక్ మొదలైనవాటిని ప్రద ర్శించగలగాలని తెలిపారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు 22 మే , 2024 ఉదయం 11 గంటలకు నుండి 05 జూన్ రాత్రి 11 గంటల వరకు వెబ్ పోర్టల్ https://agnipathvayu.cdac.inలో రిక్రూట్‌మెంట్ ర్యాలీలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రిక్రూ మెంట్ ర్యాలీకి సంబంధించి పూర్తి వివరాల కోసం https:// agnipathvayu.cdac.in వెబ్ సైట్ ను సందర్శించాలని జిల్లా ఉపాధి అధికారి పేర్కొన్నారు.

## దోస్తీ మీట్ 2024 మండల స్థాయి క్రీడా పోటీలు

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : ఈ నెల 23వ తేదీ గురువారం రోజున ప్రారంభం కానున్న దోస్తీ మీట్ 2024 క్రీడా పోటీలు మండల స్థాయిలో గెలిచిన జట్లకు జిల్లా స్థాయి పోటీలు గ్రామీణ ప్రాంత యువతలో శక్తి వంతమైన సామర్థ్యాలను వెలికి తీయడానికి, చేడు అల వాట్లవైపు దారిమళ్లకుండా, మాధకద్రవ్యాల విని యోగం ద్వారా కలిగే అనర్థాల పట్ల యువతలో అవగా హన పెంపొందించడం కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో మండల స్థాయిలో దోస్తీ మీట్ 2024 క్రీడా కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు.ఎస్ పి మాట్లాడారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దోస్తీ మీట్ 2024 లో భాగంగా గ్రామీణ ప్రాంత యువత శక్తిసామర్థ్యాలను వెలికి తీయడానికి, యువత చేడు అలవాట్ల వైపు దారి మల్లకుండా, మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి ఈ నెల 23




తేదీ నుండి ప్రతి మండల కేంద్రాల్లో కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల యువతి, యువకులు తమ తమ జట్ల వివరాలు మీ పోలీస్ స్టేషన్ల పరిధిలో 22వ తేదీ లోపు నమోదు చేసు కోవాలని, 23వ తేది గురువారం నుండి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పి తెలిపారు. ఈ పోటీలలో గెలు పొందిన జట్లకు తదుపరి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వ హించడం జరుగుతున్నారు. దోస్తీ మీట్ 2024 క్రీడా పోటీలలో క్రీడాకారులు, యువతి, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

## పిఆర్‌టియు తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రవిరాజ్

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ఉపాధ్యా యుల సమస్యలు వాటి పరిష్కారం,సంఘ బలోపేతం కొరకు సంక్షేమ పరమావ ధిగా భావించి పిఆర్‌టియు తెలంగాణ సంఘాన్ని మరింత బలోపేతం చేయ డంలో భాగంగా క్రియాశీలంగా వ్యవహ రిస్తున్న వోద్నాల రవిరాజ్ ను వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి,ఆదే శాలతో నిర్మల్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు(వర్కింగ్ ప్రెసిడెంట్) గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి,పార్వతీ సత్యనారా యణ నియమించారు.నియామక పత్రాన్ని సోమవారం రోజున నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్ర



మంలో పిఆర్‌టియు తెలంగాణ జిల్లా అధ్యక్షులు యాటకారి సాయన్న అందజే శారు.సంఘ నిబంధనలకు నియమావళి కట్టుబడి ఉండి,సంఘ సభ్యుల శ్రేయస్సు కొరకు నిరంతరం కృషి చేస్తానని రవి రాజ్ తెలిపారు.నియమితులైన రవి రాజుకు జిల్లాలోని ఉపాధ్యాయులు అభి నందనలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి హరి ప్రసాద్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శంకర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు బుద్ధోళ్ల చంద్ర కాంత్,రాష్ట్ర కార్యదర్శి పెద్దకాపు సత్యనారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు బామండ్ల శంకర్,జిల్లా నాయకులు చంద్ర శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్, అబ్కారి సూపరింటెండెస్‌కు వినతి

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : పట్టణం లోని గౌడ్ కులస్తులు నిర్మల్ గీత పారిశ్రా మిక సహకార సంఘంలో సభ్యత్వం కల్పించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్, జిల్లా అబ్కారి సూపరింటెండెంట్‌కు జిల్లా కలె క్టరేట్ లో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగుల నారాయణ గౌడ్ మాట్లాడుతూ నిర్మల్ గీత పారిశ్రామిక సహకార సంఘంలో కొందరు వ్యక్తులు



వారి కనుసంధాన్లో కల్లు డిపోను పెట్టుకొని వారి కుటుంబ సభ్యులకు సభ్యత్వం కల్పించుకుండ గత 15 సంరాల నుండి వేదిస్తున్నారు.గతంలో హైకోర్ట్ ను పేద గౌడ కులస్తుల సంప్రదించగా వారికీ సభ్యత్వం కల్పిం చాలని హైకోర్ట్ ఆదేశించిన సభ్యత్వం కల్పించడం లేదు వారికి ఉన్న రాజకీయ అందదండలతో పేద గీత కార్మి కులకు సభ్యత్వం రాకుండా అడ్డుతగులుతు న్నారు.అన్నారు. ఇక నైనా వెంటనే సభ్యత్వం కల్పించా లని జిల్లా కలెక్టర్ అబ్కారి సూపరింటెండ్‌ను కోరడం జరిగింది. ఈ విషయం పై రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, అబ్కారి శాఖ మంత్రి క్రిష్ణ రావు, అబ్కారి కమిష నర్, రాష్ట్ర మానవ హక్కుల చైర్మన్‌కు ఫిర్యాదు చేయడం జరుగుతుంది అన్నారు. వారం లోపు సభ్యత్వం కల్పిం చక పోతే కల్లు డిపో ముందు కుటుంబ సభ్యులతో, ప్రజా సంఘలతో, గౌడ్ సంఘాలతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగుల నారాయణ గౌడ్,వల్ల కొండా నర్సాగౌడ్, పోడేటి రాజా గౌడ్, నాగుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనిఖ అద్భుత నృత్య ప్రదర్శన

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : అన్నమాచార్య 616వ జయంతి ఉత్సవాలను పుర స్కరించుకొని భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్ర భారతి నందు నిర్వహిం



చిన నృత్యం నృత్యహేళ కార్యక్రమంలో నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు శిరీష ల పాప చిన్నారి శ్రీనిఖ పాల్గొని అద్భుత మైన నృత్యహేళలో పలు ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో చిన్నారు లీఓ పాల్గొన్నారు.సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ,నటుడు కళాకా రుడు శ్రీనివాస్,భారత్ ఆర్ట్స్ అకడమి వ్యవస్థాపకురాలు లలితా రావుచేతుల మీదుగా నాట్య కౌస్తుభ పురస్కారాన్ని తీసుకోవడం జరి గింది.ఈ సందర్భంగా చిన్నారి శ్రీనిఖి ను వారి గురువులు నవ్వని పలువురు అభినందించారు.

## డ్రైనేజ్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని నగర్ సుజాల ఆసుపత్రి వెనుక ఎస్.ఆర్ జునియర్ కళా శాల ప్రాంతంలో డ్రైనేజీ సమస్య ఉందని కాలనీ వాసులు సోమవారం మున్సిపల్ కార్యాలయానికి వచ్చి మున్సిపల్ చైర్మన్ కి వివరించారు.వెంటనే స్పందించి మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ సమస్య ఉన్న ప్రాంతంలో పర్యటించి డ్రైనేజీ మురికి నీటి నాళాను పరిశీలించారు.డ్రైనేజీ లో పేరుకుపోయిన చెత్త చెదారం,పిచ్చి మొక్కలు వంటిని ఉండటంతో డ్రైనేజీ వాటర్,వర్షపు నీరు వెళ్లకుండా రోడ్డు పైకి వచ్చి కాలనీవాసులకు ఇబ్బంది ఏర్పడుతుందని వెంటనే మురికి నీటి నాళా శుభ్రం చేయా లని సంబంధిత మున్సిపల సిబ్బందిని ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా రానున్న మాసాల్లో డ్రైనేజి, రోడ్డు నిర్మాణలు చేప డతాం అన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక కౌన్సిలర్ ముజ్జుచౌస్, కాలనీవాసులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పిఎం రాష్ట్రీయ బాల పురస్కారం కోసం దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పుర స్కార్ కొరకు ఆసక్తి గల బాల,బాలికలు తమ దరఖాస్తులను జూలై 31 లోగా సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు.మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ తరపున ఇవ్వనున్న ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార జాతీయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, 202425 సంవత్సరానికి సంబంధించి అందించనున్న రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు జూలై 31 లోగా ఆన్లైన్ లో దరఖా స్తులు చేసుకోవాలని తెలిపారు.18 సంవత్సరాల లోపు బాల, బాలి కలు ఆవిష్కరణ, సృజనాత్మక, సామాజిక సేవ పర్యావరణం, క్రీడలు, కళలు, సంస్కృతి సైన్స్ టెక్నాలజీ, ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన బాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఆసక్తి, అర్హత గలవారు జూలై 31 లోపు ఆన్ లైన్ http://awards.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాల కొరకు 9032427241 ఫోన్ నెంబర్ నందు సంప్ర దించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మే 21న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : మే 21న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు ఉదయం 1030 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించ నున్నట్లు జెడ్పీ సి.ఈ.ఓ. కె.నరేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.మే 21న ఉదయం 1030 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 1వ, 2వ, 4వ, 7వ స్థాయి కమిటీ సమావేశం జెడ్పీ చైర్మన్ పుట్టా మధూకర్ అధ్యక్షతన,అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 3వ, 5వ, 6వ స్థాయి కమిటీ సమావేశం సంబంధిత స్థాయి సంఘం అధ్యక్షుల అధ్యక్షతన నిర్వహించనున్నట్లు, ఈ సమావేశాలకు గౌరవ సభ్యులు, ఆహ్వానితులు హాజరు కావాల్సిందిగా కోరారు. సమావే శానికి సంబంధిత శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని జెడ్పీ సిఈఓ ఆ ప్రకటనలో కోరారు.

## నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ విప్ సాయం

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణం ఎస్సీ కాలనీకి చెందిన పులి సృజన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా జిల్లా కేంద్రంలోని ఓ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స జరిగింది.నిరుపేద కుటుంబానికి చెందిన బాధిత యువకుడి కుటుంబ పరిస్థితి తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తక్షణ సాయంగా రూ.లు 10వేలు ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకుల ద్వారా సృజన్ కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లారపు పోచయ్య, దూడ గణేష్, మధు పాల్గొన్నారు.

## ముదుఘంటికలు పుస్తకావిష్కరణ




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కార గ్రహీత డాక్టర్ ముదుగంటి సుధాకర్ రెడ్డి రచించిన ముదుఘంటికలు కవితాసంపుటిని సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆవిష్కరించారు. పలు అవార్డులు పొందడమే కాకుండా కవితలు, రచనలు చేయడం హర్షణీయమని కలెక్టర్ పేర్కొన్నారు. మాతృభాషను గౌరవించడం, అభిమానించడం, మాతృభాషలోనే మాట్లాడడం ప్రతి బాషాభిమాని తెలుసుకోవాలన్నారు. దేశబాషలందు తెలుగుబాష లెస్స అని, తెలుగురాష్ట్రంలో విధులు నిర్వహించడం గర్వంగా ఉందని కలెక్టర్ అన్నారు.

## బీరప్ప జాతరలో చల్మెడ

**ప్రజాపక్షం/చందుర్తి :** చందుర్తి మండలం రామారావుపల్లి గ్రామంలో జరుగుతున్న బీరప్ప జాతర మహోత్సవానికి బిఆర్‌ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట మాజీ సర్పంచ్ కమలాకర్ రావు, ఉప సర్పంచ్ ఆనందం, ముఖ్య నాయకులు పెద్ది గారి మహేష్, మల్లేశం, నగర్జె, మధు, జువ్వాడి శేఖర్ రావు, శేఖర్, నరేష్, ,రామరాజు, శ్రీరాముల శ్రీనివాస్, రవి, మహేందర్, ఈర్లపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన చల్మెడ


**ప్రజాపక్షం/వేములవాడ :** వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలోని బిఆర్ఎస్ కార్యకర్త వంకాయల గట్టయ్యకు ఇటీవల గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మడ లక్ష్మీనరసింహారావు సోమవారం గట్టయ్య ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట జడ్పిటిసి మేకల రవి, ఎంపీటీసీ రవిచంద్రరావు, సీనియర్ నాయకులు రమణారావు, హరికృష్ణ, రాజిరెడ్డి, కట్ట తిరుపతి, శ్రీనివాస్, రవి, అరుణ్, మహేష్, శ్రీకాంత్, పరశురాములు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## విఆర్‌ఎల సర్దుబాటు కోసం తెచ్చిన జిఓ సవరణ చేయాలి



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** గత ప్రభుత్వం విఆర్ఏల సర్దుబాటు కోసం ఇచ్చిన జి ఓ 81,85,98 ద్వారా 55 సంవత్సరాల వయస్సు పై బడి 61 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న 2500 మంది పూర్వ విఆర్ఏ లకు అన్యాయం జరిగిందిని,దీన్ని సవరణ చేసి మ సమస్యలు పరిష్కరించాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని కోరారు. ఈమేరకు సోమవారం పూర్వ విఆర్ ఏ లు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని ఇందిరా భవన్ లో కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఒక్క నెల జీతం తీసుకోకుండానే, ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు 500 మంది రిటర్మెంట్ అయి రోడ్డున పడ్డారని ,మరి కొద్ది రోజుల్లో ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా వందల మంది రిటర్మెంట్ అయ్యేందుకు సిద్ధంగా ఉన్నారని వాపోయారు. ఎక్కువ మంది అందరూ దళితులే ఉన్నారని అందులో, 55 To 61 పూర్వ విఆర్ ఏ ల్లో చాలా మంది తీవ్ర అనారోగ్య సమస్యల తో బాధ పడుతున్న మెడికల్ ఇన్వాలిడేషన్ పెట్టుకొనే అవకాశం లేక ఇతర ఆర్థిక వనరులు లేక ఆర్థిక ఇబ్బందుల్లో తిన్నాడనికి తిండి లేకుండా రోడ్డున పడ్డామని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వ నిర్ణయం వల్ల జరిగిన అన్యాయన్నీ నేటి ప్రజా ప్రభుత్వం లో ఇట్టి సమస్య పై మరో సారి ఆలోచన చేసి జిఓ 81 ను సవరణ చేసి కొత్త జిఓ తెచ్చి 55 ఏళ్ల వయస్సు పై బడి 61 ఏళ్ల వయస్సు లోపు ఉన్న వారి స్థానంలో వారసులకు వారి స్థానంలో ఉద్యోగం వచ్చే విధంగా అవకాశం కల్పించాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎంఎల్‌సి జీవన్ రెడ్డి మాట్లాడుతూ 55 నుండి 61 వయస్సు గల పూర్వ విఆర్ ఏ లకు అన్యాయం జరిగిందన్నారు. ప్రమోషన్ పొంది ఒక్క నెల జీతం తీసుకోకుండా ,వి ఆర్ ఎస్ గా 30 ఏళ్ళు పని చేసిన అనుభవం ఉన్న ప్రమోషన్ పొందరనే కారణంతో ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా రిటర్మెంట్ అవడం చాల బాధాకరమని పేర్కొన్నారు. పూర్వ విఆర్ ఏ ల సమస్య లను పరిష్కరించడానికి ప్రభుత్వం ఐఏఎస్ ల తో కూడిన కమిటీ నియమించిందని ఆ కమిటీ నిర్ణయం ప్రకారం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. మరో సారి ఇట్టి సమస్య ను సీఎం దృష్టికి తీసుకవెళ్లి న్యాయం జరిగే విధంగా చూస్తానని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు.

## ఆలయాల ఉద్యోగులలో బదిలీల ఆందోళన



**ప్రజాపక్షం/వేములవాడ :** తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రధాన ఆలయాల్లో ఉద్యోగులకు బదిలీలు కానున్నట్లు అందిన సమాచారం మేరకు ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ ఆలయాలకు అందించిన ఉత్తర్వుల మేరకు ఆలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులు ఒకే శాఖలో పని చేస్తున్నారని ఒకే దేవాలయంలో పనిచేస్తున్న సమాచారాన్ని అందించాల్సిందిగా వివిధ దేవాలయల కార్య నిర్వాహక అధికారిని సమాచారం కోరినట్లు తెలిసింది. తెలంగాణలోని ప్రధాన ఆలయాల్లో ఈ మధ్య చేసుకున్న అక్రమాలు అవకతవగలపై ప్రభుత్వం దృష్టి సారించిందని, చాలాకాలంగా ఒకే శాఖలో ఓపెన్ చేస్తూ అవినీతికి పాల్పడుతున్న సమాచారాన్ని దేవాదాయ కమిషనర్ పరిగణాలకు తీసుకొని రాష్ట్ర ప్రధాన ఆలయాల్లో చోటు చేసుకుంటున్నా అనేక అవినీతి అక్రమాల నేపథ్యంలో, భక్తులకు సేవలు అందించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఆలయ ఉద్యోగుల వ్యవహార శైలిపై దేవాదాయ ధర్మాదాయ మంత్రిత్వ శాఖ బదిలీల ప్రక్రియ నిర్వహించనున్నట్లు, అనంతరం వీరిపై బదిలీలు నిర్ణయం తీసుకునే విధంగా సమావేశాన్ని నిర్వహించనున్నట్లు అందిన సమాచారం మేరకు ఉద్యోగులు ఎక్కడికి బదిలీ అవుతుందో అని ఆందోళన చెందుతున్నారు.

## వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**ప్రజాపక్షం/కోనరావుపేట :** కొనుగోలు కేంద్రాలలో ఉన్న వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షులు గొట్టె రామచంద్రం ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండి రైతులను పట్టించుకునే వారే లేరని,కొనుగోలుకేంద్రాలలో 50 శాతం ధాన్యం అలాగే ఉండడంతో అకాల వర్షాలతో రైతులు నష్టపోతున్నారని, వరి ధాన్యం మొలకెత్తి రైతు పూర్తిగా నష్టపోయే అవకాశం ఉందని, వెంటనే ప్రభుత్వం కొనుగోళ్లను వేగవంతం చేసి, ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా ఉపాధ్యాక్షులు మిర్యాల్‌కార్ బాలాజీ, కిసాన్ మోర్చా అధ్యక్షులు బెంద్రపు శ్రీనివాస్ రెడ్డి, మోత్కు మోహన్, బొల్లారం తిరుపతి, బైరగోని సురేష్, ఆకుల నాగరాజు, జింక వెంకటి, పర్శరాములు, లింబయ్య, మహేష్, నర్సయ్య, నాయకులు పాల్గొన్నారు.

## యువత చదువుపై క్రీడలపై దృష్టి సారించాలి

**ప్రజాపక్షం/కోనరావుపేట :** యువత చదువులపై, క్రీడలపై దృష్టి సారించాలని, క్రీడలతోనే మానసిక ఉల్లాసం లభిస్తుందని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కోనరావుపేట మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల ఆవరణలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలను సిఐ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతలో ఉన్న టాలెంట్‌ను వెలికి తీసేందుకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. మండల స్థాయిలో రాణించిన జట్లకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించనున్నామని అన్నారు. ఆసక్తి గల యువత ఈ పోటీలను సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది, మండల నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్టె ఎరువు విత్తనాలు పంపిణీ



**ప్రజాపక్షం/బుగ్గారం :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో సోమవారం రోజున వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ పై జీలుగా, జనుము విత్తనాలని పంపిణి చేసిన బుగ్గారం మండల వ్యవసాయ అధికారి షాహీద్ అలీ. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వానాకాలం పంటలు వేసేముందు భూసారం పెంచేందుకు దొహద పడతాయి అని తెలిపారు. ఇట్టి విత్తనాలు మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, డీసీఎమ్ఎస్ కేంద్రాలల్లో మంగళవారం నుండి రైతులకు ఇవ్వబడునని, కావలసిన రైతులు వారి పట్ట పాస్ బుక్, ఆధార్ తీసికెళ్లి విత్తనాలను పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి అక్షయ్ కుమార్, ఆగ్రోస్ నిర్వకులు, రైతులు పాల్గొన్నారు.

## ఎఎల్‌పి గనిని సందర్శించిన జిఎం గురువయ్య



**ప్రజాపక్షం /రామగిరి :** సింగరేణి కార్పొరేట్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కె.గురవయ్య సోమవారం ఏ.ఎల్.పీ గనిని సందర్శించారు. ముందుగా ఆయన ఏ.పి.ఏ జీ.ఎం కె.వెంకటేశ్వర్లు, ఆర్.జి. రీజియన్ సేఫ్టీ జి.ఎం కె.హెచ్.ఎన్.గుప్తా లతో పాటు సంబధిత అధికారులలో జరిగిన సమావేశం లో లాంగ్ వాల్, బోల్టర్ మైనింగ్ పనితీరుపై చర్చించారు. అనంతరం 3 సిమ్ పంచ్ ఎంట్రీ పనులను పరిశీలించి భద్రత పరంగా తీసుకోవాల్సిన చర్యలపై పలు సలహాలు,సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుక్షణం, భద్రతతో విధులునిర్వహించాలని, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని అందుకు కావలసిన ప్రణాళికలను చేపట్టి తగు చర్యలను తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ సీతారామం, ఎస్. ఓ.టూ.జీ.ఎం బి.సత్యనారాయణ, ఏరియా భద్రత అధికారి సి.హెచ్. వెంకట రమణ, ఓ.సి2 ప్రాజెక్ట్ అధికారి కె.రాజేందర్, ప్రాజెక్ట్ ఇంజినీర్ టి. రఘు రాం,ఎస్ ఓ ఎం కె. జనార్ధన్ లతో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆందోళన చెందవద్దు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది

**ప్రజాపక్షం/రామగిరి :** రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అన్ని విధాల రైతులను ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షురాలు ముస్త్యా ల తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు.సోమవారం ముస్త్యా ల వరి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచన మేరకు వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడిఉంటుందని అన్నారు. తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చేద్దాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అలాగే రైతుల ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి పంపించాలని లావణ్య నిర్వాహకులకు సూచించారు.

## జెఎన్‌టియులో టెట్ పరీక్ష

**ప్రజాపక్షం /రామగిరి :** మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) పరీక్ష సోమవారం ప్రారంభమైంది. రెండు సేషన్లో 200 మంది విద్యార్థులకు గాను 155 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఉదయం 100 మంది విద్యార్థులకు గాను 84 మంది విద్యార్థులు, సాయంత్రం 100మంది విద్యార్థులకు గాను 71 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. 45 మంది విద్యార్థులు గైహజరైనట్టు చీఫ్ సూపర్డెంట్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఉదయం పూట ఒక అభ్యర్థి ఆలస్యంగా రావడంతో పరీక్షకు అనుబంధించలేదు. పరీక్ష జరుగుతున్న తీరును జిల్లా విద్యాధికారి మాధవి పరిశీలించారు. రామగిరి ఎస్సై సందీప్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నడుమ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.

## హనుమాన్ స్వాములకు అన్నదానం

**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని హనుమాన్ మాలధారణ చేసిన స్వాములకు 2వ వార్డ్ కు చెందిన పూసల అనితలక్ష్మణ్ కుమారుడు పూసల సాయికుమార్ సోమవారం అన్నదానం చేశారు. ఈసందర్భముగా హనుమాన్ గురుస్వామి నిట్టూరి అనిల్ అధ్వర్యములో అధిక సంఖ్యలో హనుమాన్ మాల ధరించిన స్వాములు అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమము హనుమాన్ భజనలతో, శ్రీ రామ కీర్తనలతో అందరికీ శ్రీ రాముని దీవెనలు,ఆశీస్సులు ఉండాలని హనుమాన్ స్వాములు దీవించడం జరిగింది.

## విద్యుత్ షాక్‌తో గేదలు మృతి

**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలం సుద్దాలలో విద్యుత్తు తీగలు తెగిపడ గా ఆ వైర్లకు తగిలి రెండు గేదలు మృతి చెందాయి. ఒజ్జ సదయ్య అలాగే దుడెం రాములు కు చెందిన రెండు గేదలు మృతి చెందడంతో తమకు తీవ్ర నష్టం వాటిలిందని, వెంటనే ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని వారు వేడు కుంటున్నారు.